# బంగరు బాల బాలికలం

డాక్టర్ సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో
(with special thanks to Ravali)

బంగరు బాల బాలికలం

గురువుల ఆశయ వారసులం

చదువుల తల్లికి ప్రియ సుతులం

భరతమాత పద మంజీరాలం (బంగరు)

ఉన్నత విద్యల నభ్యసించుటకు

అహరహములు మేం కృషి చేస్తాం

ఉత్తమ ఫలితమ్ముల్లు సాధిస్తూ

గురువుల ఋణమును తీరుస్తాం

ఉన్నతోన్నత మానవత్వపు విలువలతో మేం పయనిస్తాం

ఉర్విలోన మన భారత దేశపు కీర్తి బావుటా నెగరేస్తాం

బంగరు బాల బాలికలం



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com

గౌతమ బుద్ధుడు గాంధి నెహ్రూ

మదర్ థెరెసా అడుగు జాడలలో

నిరతము ధర్మము వెరువులకు మేము

సమసమాజమును స్థాపిస్తాం

భారత దేశ సంస్కృతి సతతము

మనమున తలచుచు వర్తిస్తాం

భద్రముగా మన మూడు తరాలకు

ఘనత తెలుపగా శ్రమ చేస్తాం

బంగరు బాల బాలికలం